బెదిరింపులకు పాల్పడిన
వ్యక్తిపై కేసు

తెలంగాణ చౌక్, మే 1: భూమి విక్రయించి రిజిస్ట్రేషన్ చేయకుండా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలం ఆవునూర్‌కు చెందిన మంత్రి రఘు 2022లో కోనరావుపేటలో కబ్జాలో లేని భూమిని తనదిగా నమ్మించి, వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామనికి చెందిన కొంపల్లి విజయ నుంచి రూ.20లక్షలు తీసుకున్నాడు. 24గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. సదరు భూమికి హద్దులు చూపించాలని విజయ అడుగగా, అప్పటి నుంచి తప్పించుకొని తిరుగుతున్నాడు. తాను మాజీ నక్సలైట్ అని.. డబ్బులు అడిగితే చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితురాలు ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎవరైనా రఘు బాధితులుంటే ఠాణాలో ఫిర్యాదులు చేయాలని సూచించారు.

స్పోకెన్ ఇంగ్లిష్ ఉచిత శిక్షణ తరగతులు

కలెక్టరేట్, మే 1: పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) జిల్లా అధ్యర్యంలో ఎనిమిది నుంచి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ పేర్కొన్నారు. బుధవారం సిరిసిల్లలోని మహర్షి విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పోకెన్ ఇంగ్లిష్ తరగతుల నిర్వహణ కోసం మహర్షి విద్యాలయంలో ఉపాధ్యాయులతో వర్క్‌షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని సామాజిక వర్గాల విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోర్సు డైరెక్టర్లుగా ప్రముఖ ఆంగ్ల భాష బోధకులు బూర శ్రీనివాస్, చేరాల తిరుపతిని నియమించామని తెలిపారు. ఇక్కడ పోపా సభ్యులు గాజుల ప్రతాప్, మచ్చ ఆనందం, బూర శ్రీనివాస్, చేరాల తిరుపతి, కొక్కుల శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, బైరి రవీందర్, జయరాం, ఆడెపు వేణు, ఎం వెంకటేశం, మహేశ్, దత్తు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-AII

CHANGE OF NAME
★ I, MARRIPELLY NARAYANA S/O. MARRIPELLY YELLAIAH , R/O. 7-3-231, VIJAYAPURI , JAGITYAL, TS. HENCEFORTH SHALL BE KNOWN AS MARRIPELLI NARESH S/O. MARRIPELLI YELLAIAH.
NT-327812
★ I, PALAKURTHI VINITHA, R/O. 5-57/1, AILAPUR, KORUTLA , JAGITYAL, TS. I HAVE CHANGED AFTER MARRIAGE MY NAME AS KODIMYALA LATHIKA W/O. KODIMYALA HARI PRASAD.
NT-327812
★I, BOGA SANTOSH KUMAR S/O. BHEEMARAJAM, R/O. 1-6-71/1/B, DWARAKA NAGAR, JAGITYAL, TS. HENCEFORTH SHALL BE KNOWN AS BOGA SANTHOSH KUMAR S/O. BOGA BHEEMARAJAM.
NT-327812
★I, BOLISETI NARESH KUMAR S/O. BOLISETI PEDDA DAMMAIAH , R/O. 5-23, THATIPELLI, JAGITYAL, TELANGANA. I HAVE CHANGED MY NAME AS BOLISHETTI NARESH S/O. BOLISHETTI DHARMAIAH.
NT-327812

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఇల్లంతకుంట: దాచారంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

గంభీరావుపేట: ముస్తఫానగర్‌లో ఈజీఎస్ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

కోనరావుపేట: మల్కపేటలో ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

వినోదన్ననే గెలిపించుకుందాం

- ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం
- కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీ అందిద్దాం
- బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- కేసీఆర్ హయాంలో అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటా ఓట్ల అభ్యర్థన

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో వినోద్‌కుమార్ మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న ఆయన సతీమణి డాక్టర్ మాధవి

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని.. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బుధవారం వారు ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటేసి.. ప్రశ్నించే గొంతుక అయిన వినోదన్ననే మరోసారి పార్లమెంట్‌కు పంపుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

ఎల్లారెడ్డిపేట, మే 1: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. గుండారం, తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ప్రచారం చేశారు. పార్లమెంట్ సభ్యుడిగా వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ పిల్లి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్, నాయకుడు అజ్మీరా తిరుపతినాయక్, తదితరులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి: రసమయి

ఇల్లంతకుంట, మే 1: కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తోనే పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. దాచారం, పెద్దలింగాపూర్, రామోజీపేట, అనంతారం గ్రామాల్లో బుధవారం ఆయన ఉపాధిహామీ కూలీలను ఓట్లు అభ్యర్థించారు. పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధే చెందాలంటే వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంపీటీసీ తిరుపతి, నాయకులు వేణురావు, గొడిసెల జితేందర్‌గౌడ్, పరశురాం, వాడె కాంతరెడ్డి, వాడె సంజీవరెడ్డి, బొల్లం వెంకటేశం, బొప్ప శ్రీనివాస్, భాగయ్య, బాబు, నాగరాజు, రామచంద్రం, రమేశ్, రాజు, వెంకటేశ్, రాజు, తదితరులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌కే పట్టంకట్టండి : కొండూరి

గంభీరావుపేట, మే 1: కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలతో ప్రజలు మోసపోయారని, మరోసారి ఇలా జరుగకుండా కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కే పట్టంకట్టాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. ముస్తఫానగర్, పొన్నాలపల్లె గ్రామాల్లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఉపాధిహామీ కూలీల ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, గంధ్యాడపు రాజు, హన్మంతరెడ్డి, నర్సింగరావు, కృష్ణమూర్తియాదవ్, దేవేందర్, బాల్‌రెడ్డి, నారాయణ, గడ్డి హరీశ్, తదితరులు ఉన్నారు.

గులాబీ జెండా ఎగురవేద్దాం: జడ్పీ చైర్‌పర్సన్

కోనరావుపేట, మే1: బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించుకొని కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పిలుపునిచ్చారు. వెంకట్రావుపేట, మల్కపేట గ్రామాల్లో బుధవారం ఆమె ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లారు. కారు గుర్తుకే ఓటేసి.. వినోద్‌కుమార్‌ను అండగా ఉండాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మార్కెఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, తదితరులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించండి

చందుర్తి, మే 1: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను ఆశీర్వదించాలని చందుర్తిలో పార్టీశ్రేణులు విస్తృత ప్రచారం చేశారు. ఇక్కడ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్. సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, రామన్నపేట మాజీ సర్పంచ్ ఆనంద్, కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, బత్తుల శ్రవణ్, మర్రి భూమరాజు ఉన్నారు.

కారు గుర్తుకు ఓటేయండి

వేములవాడ రూరల్, మే 1: లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేసి కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. సంకెపల్లిలో జడ్పీటీసీ మ్యాకల రవి, ఎదురుగట్లలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ నాయకులు వెల్మ బాల్‌రెడ్డి, శ్రీనివాస్, పరశురాములు, బుచ్చయ్య, శ్రీధర్, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

ప్రశ్నించేగొంతుక వినోద్‌కుమార్

రుద్రంగి, మే 1: ఈ ప్రాంత ప్రజల సమస్యలను పార్లమెంట్ ప్రశ్నించే గొంతుక బోయినపల్లి వినోద్‌కుమార్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గంగం స్వరూపారాణి కోరారు. బుధవారం మండల వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులతో ఇంటింటా ప్రచారం చేశారు. పార్లమెంట్‌లో ప్రజా గొంతుకను వినిపించడంలో వినోద్‌కుమార్ తనదైన ముద్ర వేశారని, కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ వినోద్‌కుమార్‌కు భారీ మెజార్టీ అందించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, కంటె రెడ్డి, నాగులపెల్లి రవి, ఉప్పులూటి గణేశ్, పుదరి శ్రీనివాస్, బాబా, తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లిలో జోరందుకున్న ప్రచారం

సిరిసిల్ల రూరల్, మే 1: తంగళ్లపల్లి మండలంలో ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పట్టణాధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా చేపట్టిన ప్రచారం జోరందుకున్నది. ఈ క్రమంలో బుధవారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, నాయకులు కోడి అంతయ్య, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పబ్బతి విజయేందర్‌రెడ్డి, ఏసీరెడ్డి రాంరెడ్డి, అడ్డగట్ల భాస్కర్, అబ్బాడి అనిల్‌రెడ్డి, పడిగెల రాజు, కోడం సంధ్యారాణి, సద్ద రోజా, కందుకూరి రామాగౌడ్, నేరెళ్ల అనిల్‌గౌడ్, క్యారం జగత్, తదితరులు ప్రచారం చేశారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, ఒగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పాతూరి రాజిరెడ్డి, పోచవేని సత్య, ఎల్లయ్యయాదవ్, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, ఎరవెల్లి వెంకటరమణరావు, బూర తిరుపతి, నర్మెట ప్రభుదాస్, మేడుదల దేవయ్య, షేక్‌అలీ, భాస్కర్‌రెడ్డి, వీరగోని శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం చేశారు.

మండుటెండల్లో డాక్టర్ మాధవి ప్రచారం

సిరిసిల్ల రూరల్, మే 1: కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపు కోసం ఆయన సతీమణి డాక్టర్ మధవి మండుటెండల్లో సైతం విస్తృత ప్రచారం చేస్తున్నారు. బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు చీర్లవంచ, లక్ష్మీపూర్‌లో మహిళలు, యువత, వృద్ధులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, ఎంపీగా వినోద్‌కుమార్‌ను గెలిపిస్తే ప్రజా సేవకుడిలా పని చేస్తాడని, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి బం డి సంజయ్ నయాపైసా అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని మండిపడ్డారు. ఇక్కడ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, నాయకులు పూసపల్లి సరస్వతి, కోడి అంతయ్య, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పడిగెల రాజు, అంకారపు అనిత, జక్కుల నాగరాజుయాదవ్, అర్కుటి మహేశ్, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, జక్కుల రవీందర్, కొండల్‌రావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, బ్రహ్మం, అనంతరెడ్డి, రాజిరెడ్డి, బాలకృష్ణ, అనిల్, కమలాకర్‌రావు, సంధ్యారాణి, రోజా, తదితరులు ఉన్నారు.

వేములవాడలో..

వేములవాడ, మే 1: పట్టణంలో బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా ఆయన సతీమణి డాక్టర్ మాధవి బుధవారం రాత్రి పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. పట్టణంలోని అమరవీరుల స్తూపం నుంచి రాజన్న ఆలయం మీదుగా బద్ది పోచమ్మ ఆలయం వరకు ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, బత్తిని కీర్తీలతాగౌడ్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, సిరిగిరి రామ్‌చందర్, నాయకులు రామతీర్థపు రాజు, ముద్రకోల వెంకటేశం, వెంగల శ్రీకాంత్, కమలాకర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రామ్‌బాబు, దేవరాజు, మహేందర్ యాదవ్, నవీన్, ఎండీ రఫీక్, పోతు అనిల్, ప్రేమ్‌చారి ఉన్నారు.

వేములవాడ: పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి మాధవి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ ఉమ

వేములవాడ రూరల్: వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ రవి, నాయకులు

చందుర్తి: ఈజీఎస్ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

రుద్రంగి: ప్రచారం చేస్తున్న ఎంపీపీ, నాయకులు

లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

తెలంగాణ చౌక్, మే 1: లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు నిర్వహించనున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో బుధవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఇక్కడ ట్రెయినీ ఎస్పీ రాహుల్‌రెడ్డి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, నాగేంద్రాచారి, మురళీకృష్ణ, సర్వర్, సీఐలు రఘుపతి, సదన్‌కుమార్, అనిల్‌కుమార్, శ్రీనివాస్, వీరప్రతాప్ ఉన్నారు.

ఈసీ మార్గదర్శకాలపై అవగాహన ఉండాలి

కలెక్టరేట్, మే 1: లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ (ఈసీ) మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు బుధవారం సిరిసిల్లలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఏఆర్వోలు పూజారి గౌతమి, రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, సీపీవో పీబీ శ్రీనివాసచారి, తహసీల్దార్లు షరీఫ్ మొహినొద్దీన్, మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

'శ్రీ కృష్ణవేణి' విద్యార్థుల హవా

విద్యార్థులను అభినందిస్తున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

తెలంగాణ చౌక్, మే 1: పదో తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల హవా కొనసాగింది. మంగళవారం విడుదలైన ఫలితాల్లో పది మంది విద్యార్థులు 10జీపీఏ సాధించినట్లు కరస్పాండెంట్ రాజురెడ్డి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎం భువన, శ్రీ సాయి దీక్షిత, శ్రేయ, లాస్య, శ్రీజని, నిషాంత్, కార్తీకేయ, శ్రీహాస్, ఆదిత్య, అక్షితను అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ అభినందించారు.

మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రభంజనం

ప్రతిభ చూపిన విద్యార్థులతో మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యం

తెలంగాణ చౌక్, మే 1: పదో తరగతి ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ప్రతిభ చూపి ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు ముగ్గురు విద్యార్థులు 10జీపీఏ సాధించారని స్కూల్స్ చైర్మన్ సంగని రాజు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు వెగ్గళం నిష్క, వడ్డేపల్లి హర్షిత, చేపూరి శర్వాణిని పాఠశాల యాజమన్యం ప్రత్యేకంగా అభినందించారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

కలెక్టరేట్, మే 1: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ పేర్కొన్నారు. హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, వెబ్ కాస్టింగ్ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ, ఈ నెల 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, 8న రెండో దశ హోం ఓటింగ్ పూర్తి చేయాలన్నారు. 13న పోలింగ్ ఉదయం 7నుంచి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ, జిల్లాలో 744మంది హోం ఓటింగ్‌లో పాల్గొంటున్నారని, ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు 19బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,457మంది సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునే ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, సీపీవో శ్రీనివాసచారి, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులకు చేయూత

చందుర్తి, మే 1: మండల కేంద్రంలో క్రీడాకారులకు క్రీడా సామగ్రి కోసం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య బుధవారం రూ.5వేల నగదు అందజేశారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ డీ అశోక్, క్రీడాకారులు ఉన్నారు.

వేములవాడ: వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, నేతలు

గంభీరావుపేట: మే డే వేడుకల్లో కార్మికులతో కొండూరి

ఘనంగా మే డే

వేములవాడ/కోనరావుపేట/ఇల్లంతకుంట/ గంభీరావుపేట/ వీర్నపల్లి/ కలెక్టరేట్, మే 1: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా వ్యాప్తంగా మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మిక సంఘాలు, సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. ఈ క్రమంలో వేములవాడలో తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి రాజన్న ఆలయం మీదుగా మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ తీశారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, హామాలీ కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు పొలాస నరేందర్, ఏఐటీయూసీ నాయకుడు కడారి రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్ ఉన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని మే డే వేడుకలకు నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు హాజరయ్యారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, తదితరులు ఉన్నారు. కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, నాయకులు విమల, హమాలీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అలాగే ఇల్లంతకుంట మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో నిర్వహించిన వేడుకలకు ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, కార్మిక సంఘం నాయకులు హాజరయ్యారు. వీర్నపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్, హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నారం రాజేశం, కార్మిక సంఘం సీనియార్ నాయకుడు మల్లారపు దేవయ్య, జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మల్లారపు అరుణ్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్ హాజరయ్యారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఏఐఎఫ్‌టీయూ న్యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అరుణోదయ కళాకారుల ఆటాపాటలతో శాంతినగర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. అనంతరం శాంతినగర్ రస్తాలో ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడం మల్లేశం జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లా కేంద్రలోని బీవైనగర్ సీఐటీయూ కార్యాలయం, జిల్లా ప్రభుత్వ దవాఖాన, రైతుబజార్, చంద్రంపేట, మున్సిపల్ ఆఫీస్ వద్ద సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. అంబేద్కర్ కూడలి వద్ద మే డే అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ ఎదుట మే డే సభ నిర్వహించారు. ఇక్కడ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు మూశం రమేశ్, జిల్లా కార్యదర్శి కోడం రమణ, తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: జెండా ఆవిష్కరించిన అనంతరం ఎల్లారెడ్డి, నేతలు

ఇల్లంతకుంట: జెండా ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం నాయకులు

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

- వేసవి ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో ఎస్పీ అఖిల్ మహాజన్